01ATP20F_01ATP20F.qxd 20-02-2023 PM 11:17 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 21 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

ఇది..ప్రజల సంక్షేమం కోరే ప్రభుత్వం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పద్మావతినిమరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుని ఎప్పటి నుంచో కొనసాగుతున్న శింగనమల సెంటిమెంట్‌ను నిరూపించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, శింగనమల సర్పంచు నాగమునెమ్మ, గాండ్ల కార్పోరేషన్ డైరెక్టర్ నరసయ్య, గనులశాఖ డైరెక్టర్ జయప్రద, ఎంపిటిసి కోఆప్షన్ మెంబర్ అలీ బాషా, ఎంపిటిసి-2 ఉమా, నిదనవాడ ఎంపిటిసి, వైస్ ఎంపిపి లక్ష్మినారాయణ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఆలూరు సాంబశివారెడ్డి, హాజరైన వైసీపీ గృహ సారధులు, వాలెంటీర్లు

శింగనమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని రామాలయం వద్ద సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలెంటీర్లు గృహ సారధుల శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు రాజారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వాటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలెంటీర్లు సక్రమంగా నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి ఆ కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని వివరాలను తెలియ జేయాలన్నారు. స్థానిక నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు కన్వీనర్లు, గృహ సారధులను ఎంపిక చేశామన్నారు.

ప్రజా సేవలో జగనన్నకు తోడుగా ఉందాం :

ప్రజా సేవలో జగనన్నకు తోడుగా ఉందామని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. గృహ సారధు లు, వాలెంటీర్లు, సచివాలయ క న్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ందరూ వైఎస్ఆర్ సిపి కుటుంబంలా సమన్వయంతో పని చేస్తూ ప్రజా సేవలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి తోడుగాఉందామని ఆయన పేర్కొన్నారు. ప్రతి 50 కుటుంబాల్లో ప్రజలకు అందుతున్న పథకాలు, వారికి సమస్యలు తెలుసుకుని వారికి మరింతగా చేరువయ్యే విధంగా చూడాలన్నారు. అనంతరం వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మాట్లాడుతూ.. గత 50 సంవత్సరాలుగా శింగనమల చెరువుకు నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయ్యాక, శింగన మలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గెలుపొందిన తర్వాత ఆలూరు సాంబశివారెడ్డిలు పట్టువదలని విక్రమార్కుల్లా శింగనమల చెరువును లోకలైజేషన్ చేయించారన్నారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరిం చడంలో నిరంతరం శ్రమించే ఎమ్మెల్యే జొన్నలగడ్డ

వ్యూహాత్మకంగా వైసీపీ అడుగులు

మాజీ ఎంపి గంగాధర (ఫైల్‌ఫోటో)

ఎమ్మెల్సీ అభ్యర్థి సానిపల్లి మంగమ్మ (ఫైల్‌ఫోటో)

- స్థానిక సంస్థల కోటాలో మాజీ ఎంపి గంగాధర్ సతీమణి మంగమ్మ ఎంపిక
- బోయ సామాజిక వర్గానికి ఛాన్స్
- వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే.. అభ్యర్థి ఎంపిక

అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో దివంగత నేత మాజీ ఎంపి గంగాధర్‌కు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంతో చరిత్ర ఉంది. బోయ సామాజిక వర్గానికి చెందిన గంగాధర్ పలు సార్లు హిందూపురం ఎంపిగా ఎన్నికై సంచలనమైన విజయాలు సాధించారు. ఎంపిగా ఒకవైపు అనంత కరువు నివారణకు పోరాడుతూ మరోవైపు టిడిపి నేత దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్రపై పోరాటాలు చేశారు. టీడీపీ హయాంలో దౌర్జన్యాలను అడుగడుగునా ఎండగట్టేందుకు తన శక్తినంతా సమీకరించి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉద్యమాలు చేసి అప్పట్లో కాంగ్రెస్ పార్టికి అండగా నిలిచిన మాజీ ఎంపి గంగాధర్ సతీమణి మంగమ్మ ఇతర కుటుంబ సభ్యులు ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపిలో ఉన్నారు. ఒకవైపు గంగాధర్ పోరాటాలను గుర్తిస్తూ రాయలసీమ జిల్లాల్లో వాల్మీకులకు అండగా నిలిచేందుకు మాజీ ఎంపి గంగాధర్ సతీమణి సానిపల్లి మంగమ్మను స్థానిక సంస్థల కోటాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గానికి చెందిన సానిపల్లి గంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపి ఎంపిక చేయడం పట్ల ఆ సామాజిక వర్గంలో ఆనందం వ్యక్తమ వుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు కర్నూలు, కడప జిల్లాల్లో వాల్మీకుల బలమైన ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ అధిష్టాన వర్గం ఎంపిక చేసిందని పరిశీలకులు భావిస్తున్నారు. రాబోయే శాసనసభ, లోక్ సభ ఎన్నికలు ఒక ఏడాదిలో జరుగుతున్నందున వాల్మీకుల ఓటు బా ్యంకును దృష్టిలో ఉంచుకునే మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపీ అధినేత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చేసి ఉంటారని పరిశీలకులు భావిస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సానిపల్లి మంగమ్మ భర్త గంగాధర్ హిందూపురం లోక్ సభ స్థానం నుంచి పలు సార్లు కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచారు. ముఖ్యంగా పెనుకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కొండంత అండగా నిలిచారు. మాజీ మంత్రి పరిటాల రవీంద్ర హవా జరిగిన సమయంలో కూడా గంగాధర్ తనదైన శైలిలో పోరాడి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. పెనుకొండ నియోజకవర్గం గుట్టూరు సింగిల్ విండో అధ్యక్షులుగా రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. 1989, 1991, 1998లలో ఎంపిగా గంగాధర్ గెలుపొందారు. కాంగ్రెస్ హయాంలో అనంతపురం ఎంపిగా అనంత వెంకటరెడ్డి, హిందూపురం ఎంపిగా ఎస్.గంగాధర్ పని చేసినప్పుడు కరువు నివారణకు జై సల్మేర్ వెళ్లి అక్కడ పరిస్థితులను స్ వయంగా చూసి వచ్చి అనంతలో అమలు అయ్యే విధంగా ప్రయత్నం చేశారు. దివంగత ఎంపిలు గంగాధర్, అనంత వెంకటరెడ్డి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ హయాంలో అనంతపురం జిల్లాలో కరువు నివారణ పథకం అమలు అయ్యే విధంగా కేంద్రం నుంచి కోట్లాది రూపాయలు వచ్చే విధంగా గట్టిగా కృషి చేశారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డితో మంచి సంబంధాలు పెట్టుకుని ఎస్.గంగాధర్ తదితర ప్రజా ప్రతినిధులు అనంత కరువు నివారణ కోసం ఇతర అభివృద్ధి పథకాలు అమలు అయ్యేందుకు గట్టిగా పని చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి గంగాధర్, ఎంతో ఘనచరిత్రను దృష్టిలో ఉంచుకుని వాల్మీకుల్లో ఆ కుటుంబానికి ఉన్న పేరును దృష్టిలో ఉంచుకుని ప్రసు్తతం ఎమ్మెల్సీ కోటాలో స్థానిక సంస్థల తరుపున వైసీపీ తరుపున పోటీ చేసేందుకు సానిపల్లి మంగమ్మను ఎంపిక చేశారు. మాజీ ఎంపి గంగాధర్‌కు నలుగురు సోదరలు, నలుగురు కుమారులు ఉన్నారు. 2006లో అనారోగ్యంతో మాజీ ఎంపి గంగాధర్ కన్నుమూశారు. వైసీపీ ఆవిర్భావం నుంచి గంగాధర్ భార్య మంగమ్మ, ఇతర కుటుంబ సభ్యులు వైసీపీలో చురుగ్గా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో గంగాధర్ సతీమణి సానిపల్లి మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల వైసీపీ నాయకులు, కార్యకర్తల్లోనూ, బోయ సామాజిక వర్గాల్లోనూ హర్షం వ్యక్తమవుతోంది.

ఉద్యోగుల సంక్షేమానికి సిఎం జగన్ పెద్ద పీట

ఎమ్మెల్యే అనంతకు పుష్పగుచ్చం అందిస్తున్న విద్యుత్ ఉద్యోగుల సంఘం నేతలు

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ అనుబంధ కార్మిక సంఘమైన వైఎస్ఆర్ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన డైరీని సోమవారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షపాతి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని ఆయన భరోసా కల్పించారు. కార్యక్రమంలో విద్యుత్ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్ పీరా, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి మారుతిప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బషీర్ అహ్మద్, యూనియన్ నేతలు రామాంజినేయులు, బాబాఫకృద్దీన్, రామసుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పురోగతి కనిపించకపోతే చర్యలు తప్పవు

- సామూహిక గృహ ప్రవేశాలకు లక్ష్యాన్ని చేరుకోవాలి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా , ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, నాడు-నేడు, హౌసింగ్ ఇళ్ళ నిర్మాణం తదితర అభివృద్ధి పనుల్లో పురోగతి కనిపించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి హౌసింగ్, నాడు-నేడు, సచివాలయ సేవలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు తదతర అంశాలపై ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, హౌసింగ్ డిఇలు, ఎఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఇతర క్షేత్ర స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, హౌసింగ్‌కు సంబంధించి సామూహిక గృహ ప్రవేశాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇళ్ళు పూర్తి చేయాలనే లక్ష్యం ఉండగా, జిల్లాకు సంబంధించి జగనన్న హౌసింగ్, లేఔట్లలో 10,600 ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసేలా లక్ష్యం ఉందని, ఇప్పటివరకు 4,150 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మరో,6450 ఇళ్ళు పూర్తి చేయాల్సి ఉందని, వెంటనే ఇళ్ళ నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఇందులో 2,686 ఇళ్ళు బేస్మెంట్ స్థాయి నుండి ఆర్ఎల్ స్థాయిలో ఉండగా, 1654 ఇళ్ళు పూర్తి చేయాల్సి ఉందని, ఆర్‌సి నుండి పూర్తయ్యే దశలో 2,110ఇళ్ళ నిర్మాణాలు ఉన్నాయని, వాటిని నిర్దేశించిన లక్ష్యం మేరకు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు అన్ని తెలస్తుండగా, అధికారుల్లో మాత్రం అవగాహన లోపం ఉందని, దానిని వెంటనే సరిదిద్దుకోవాలన్నారు. ఇళ్ళనిర్మాణాలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వద్దపూర్తి సమాచారం లేదన్న విషయంతాను గుర్తించానని, సమగ్ర వివరాలతో సిద్ధంగాఉండాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాడు-నేడు పనులు, గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, తదితర ప్రాధాన్యత భవనాలకు సంబంధించి ఎక్కువ చోట్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభం కాలేదని, ఎందుకు చేపట్టలేదో

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సంజాయిషీ ఇవ్వాలని మడకశిర, పుట్టపర్తి, హిందూపురం,రాప్తాడు, పంచాయతీ రాజ్ డిఇలను ఆదేశించారు. 9 గ్రామ సచివాలయాలు, 34 రైతుభరోసా కేంద్రాలు, 36 వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లకు సంబంధించి పనులు కొన్ని చోట్ల మొదలు కాలేదని, ఆయా భవనిర్మాణాలకు ఏజెన్సీలతో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని మార్చి మరో ఎజెన్సీలకు ఇచ్చి ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించాలని ఆదేశించారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలలో డేటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ఈ కెవైసి ప్రక్రియను చేపట్టాలని సూచించారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా కేటాయించిన ఇండికేటర్లకు సంబంధించి లక్ష్యాలలో పురోగతిచూపించాలని, అభివృద్ధిపనుల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఏజెన్సీలకు సంబంధించినత్యం పనుల పర్యవేక్షణ చేయాలని, ఆయా శాఖల అధికారులకు సూచించారు. సచివాలయాల్లో అందిస్తున్న ఎపి సేవ సర్వీసులకు సంబంధించి ఎలాంటి పెండింగ్‌లేకుండా సర్వీసులను సకాలంలో అందించాన్నారు. ఈ విసిలో హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పంచాయతీ రాజ్ ఇఇ మురళీమోహన్, డిఇలు,మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు హాస్టల్ విద్యార్థులకు

డైట్ చార్జీలు పెంపు

- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలులోకి - హర్షం వ్యక్తం చేస్తున్న వార్డెన్లు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు గత ఐదేళ్లుగా డైట్ చార్జీలు పెరగకపోవడంతో అప్పటి మెనూనే ప్రస్తుతం కూడా అమలు చేయడానికి వార్డెన్లు పడుతున్న అవస్థలపై గత నెల 30న వార్త దినపత్రికలో పెరగని డైట్ చార్జీలు...మారని మెనూ...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి ప్రభుత్వం స్పందించి డైట్ చార్జీలు పెంచుతూ సోమవారం జీవో నెం8ని జారీ చేసింది. ఆ జీవో ప్రకారంగా అన్ని ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, ఆశ్రమం స్కూల్స్, హోమ్స్‌లోని వసతి పొందుతున్న 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు గతంలో డైట్ చార్జీలు రూ.1000 ఉండగా...ప్రస్తుతం రూ.150లు పెంచడండం జరిగింది. అలాగే 6 నుంచి పదో తగరతి విద్యార్థులకు గతంలో రూ.1250లు ఉండగా...ప్రస్తుతం రూ.150 పెంచడం జరిగింది. అలాగే ఇంటర్ ఆపై చదువులు చదువుతున్న విద్యార్థులకు గతంలో రూ.1400 ఉండగా...ప్రస్తుతం రూ.1600లకు పెంచడం జరిగింది. పెరిగిన డైట్ చార్జీలు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టంగా జీవోలో పేర్కొంది. అయితే మెనూ మాత్రం మారలేదు. 2018 నుంచి అమలు చేస్తున్న మెనూనే వచ్చే విద్యా సంవత్సరంలో కూడా అమలు చేయడానికి కాస్త డైట్ చార్జీలు పెంచడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ హాస్టల్ వార్డెన్లు, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్-వార్డెన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వార్త ప్రభావం

కాస్మోటిక్ చార్జీలు కూడా పెంపు :

.ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వం సోమవారం జీవో నెం9ని విడుదల చేసింది. ఆ జీవో ప్రకారంగా 3 నుంచి ఆరో తరగతి విద్యార్థులకు గతంలో బాయ్స్‌కు రూ.100 ఉండగా ప్రస్తుతం రూ.25 రుపాయిలు పెంచడం జరిగింది. అలాగే గర్ల్స్‌కి గతంలో రూ.110లు ఉండగా...ప్రస్తుతం రూ.20లు పెంచడం జరిగింది. అలాగే 7వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు గతంలో బాయ్స్‌కు రూ.125 ఉండగా...ప్రస్తుతం రూ.25లు పెంచడం జరిగింది. అలాగే గర్ల్స్‌కి రూ.160 ఉండగా...ప్రస్తుతం రూ.40లు పెంచడం జరిగింది. ఇంటర్ ఆపై చదువుతున్న బాయ్స్‌కి గతంలో రూ.125లు ఉండగా...ప్రస్తుతం 75లు పెంచడం జరిగింది. గర్ల్స్‌కి రూ.160లు ఉండగా...ప్రస్తుతం రూ.90లు పెంచడం జరిగింది. హెయిర్ కట్టింగ్‌కి గతంలో బాయ్స్‌కి రూ.30లు ఉండగా...ప్రస్తుతం 20లు పెంచడం జరిగింది. పెరిగిన చార్జీలు అన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టంగా జీవోలో పేర్కొంది.

గత నెల జనవరి 30న ప్రచురితం అయిన వార్త కథనం

రాప్తాడులో టీడీపీ సత్తా ఏంటో చూపించాలి

- నారా లోకేష్ పాదయాత్రకి జనం విశేషంగా తరలి రావాలి - ప్రజల కోసమే లోకేష్ 4వేల కిలోమీటర్ల పాదయాత్ర
- నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త.. యాత్రకు సన్నద్ధం కావాలి - రాప్తాడు నేతలకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు

అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త, నాయకుడు నారాలోకేష్ పాదయాత్రకు సన్నద్ధం కావాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురంలోని తన స్వగృహంలో రాప్తాడు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, వివిధ విభాగాల నాయకులతో సమావేశమయ్యారు. కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు నారా లోకేష్ చేపట్టిన 4వేల కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో జరుగుతున్న పాదయాత్ర.. వచ్చే నెలలో ఉమ్మడి అనంతపునంర జిల్లాకు చేరుకుంటుందన్నారు. ముందుగా కదిరి, ధర్మవరం తరువాత రాప్తాడులోకి పాదయాత్ర వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే ఇప్పటి నుంచే నాయకులు, కార్య కర్తలు దీనికి సన్నద్ధం కావాలన్నారు. నియోజకవర్గంలో ఏఏ ప్రాంతాల మీదుగా పాదయాత్ర ఉంటే బాగుంటుందనే అంశంపై చర్చించారు. ప్రజల పక్షాన మనం ప్రతిరోజు పని చేసినప్పుడే వారు ఆదరిస్తారన్నారు. నాయకులు కొన్ని చోట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇక నుంచి అలా ఉంటే కుదరదన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని సూచించారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

02ATP27_02ATP27.qxd 20-02-2023 PM 10:38 Page 1

నేటి కిషోర బాలికలే.. రేపటి మాతృమూర్తులు

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగదహాళ్, ఉద్దేహాళ్ గ్రామాలలో సోమవారం డాక్టర్ గీతా భార్గవి, డాక్టర్ మల్లేశ్వరిల ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేటి కిషోర బాలికలే రేపటి మాతృమూర్తులు అన్నారు. అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, దానితోపాటు ఐరన్ మాత్రలు తప్పకుండా తీసుకోవాలని వారు తెలిపారు. బిపి, షుగర్, పక్షపాతం, గుండె జబ్బులు ఉన్నవారు శారీరక శ్రమతోపాటు పాన్, గుట్కా, పొగాకు, ఆల్కహాల్ తీసుకోరాదని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే గర్భవతులు కాన్పులు చేయించుకుని ప్రభుత్వం అందించే పారితోషికాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపిహెచ్ఎస్ రుక్మిణి, ఎంఎల్‌హెచ్‌పి, అలివేలు, ఎంఎల్‌హెచ్‌పి/సిహెచ్‌ఓ నాగమణి, హెచ్ఎఎస్ జైనాబీ, గోవర్ధన్, వెంకటరమణ, ఏఎన్ఎం ఎర్రమ్మ, ఆశావర్కర్లు, ఈరన్న, లక్ష్మి, హరిత, గంగమ్మ, ఈరమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎరడికెర సచివాలయ రికార్డులను పరిశీలించిన ఎంపిడీఓ వెంకట్‌నాయుడు

సచివాలయ రికార్డులను శీలిస్తున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం పిబ్రవరి 20 ప్రభాతవార్త, : మండలంలోని ఎరడికెర గ్రామ సచివాలయంను ఎంపిడీఓ వెంకట్‌నాయుడు సోమవారం పరిశీలిచారు. ప్రతి ఒక్క రికార్డులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమఫలాలు అందించడంలో అలసత్వం వహించరాదని అన్నారు.ప్రతిఒక్కరూ 10 లోపే బయోమెట్రిక్ అటనెన్స్ వేయాలని అన్నారు. అనంతరం పీఆర్‌జేయితో కలిసి కోటి రుపాయలతో సీసిరోడ్డు నిర్మాణాన్ని పరిశీలించి గడపగడపకు సంభందించిన నిధులతో కొత్తబోరు వేసిన దానిని పరిశీలిచారు

వైసీపీ చేస్తున్న అవినీతి, అరాచకాలు, దౌర్జన్య కాండలను ఎదుర్కొని తిప్పి కొట్టాలి

సోము వీర్రాజుతో బంగారు మల్లారెడ్డి

శెట్టూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి సోమవారం విజయవాడ నగరంలో స్థానిక బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించడం జరిగింది అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు వీరితో మాట్లాడుతూ.. భారతీయ జనతాపార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని రానున్న రోజుల్లో అధికారమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పని చేయాలని వైసీపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి అవినీతి, అరాచకాలు, దౌర్జన్య కాండలను, ఎదుర్కొని తిప్పికొట్టాలని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడాలని రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు చెప్పడం జరిగిందన్నారు.

ఘనంగా ఎణ్ణేరంగనాథస్వామి రథోత్సవం

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని గోవిందవాడ గ్రామంలో వెలిసిన ఎణ్ణే రంగనాథస్వామి రథోత్సవం సోమవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం మహిళలు కళశాలతో ఊరేగింపుగా ఆలయానికి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పెద్దలు తెలిపారు. ప్రతియేటా మహా శివరాత్రి అమావాశ్య రోజు రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రథోత్సవం సందర్భంగా వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు ఎల్.లోకేష్, కబడ్డీలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 8వేలు, ద్వితీయ బహుమతిగా 5వేలు, టిడిపి నాయకుడు సోమనాథ్ గౌడ్ వాలీబాల్ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ స్థానంలో నిలిచిన వారికి 1500, ద్వితీయ స్థానంలో గెలుపొందిన వారికి 1000 అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వైస్ ఎంపిపి కందేపల్లి రమేష్, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్‌వన్నల్లి రామాంజినేయులు, దర్గా హోన్నూరు రామకృష్ణ, వీరన్నగౌడ్, బొల్లనగుడ్డం సర్పంచు గాదిలింగ, ఎంపిటిసి ప్రమీళ, కోఆప్షన్ మెంబర్ మహబూబ్ బాషా, జడ్పిటిసి ఎల్.నీలవేణి, గ్రామ సర్పంచు జి.నాగవేణిలు మాట్లాడుతూ.. ఉత్సవాన్ని తిలకించడానికి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా పాల్గొన్నారని, భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. భక్తాదులందరూ స్వామి కృపకు పాత్రులు అయినట్లు వారు తెలిపారు.

ద్విచక్రవాహనం చోరీ

-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

గోరంట్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : పట్టణంలోని వారపుసంతలో ద్విచక్రవాహనం చోరీకి గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గోరంట్ల ఆంజనేయస్వామి కాలనీలో నివాసం వుంటున్న హనుమంతరెడ్డి అనే వ్యక్తి ఫ్యాషన్‌ప్రో ద్విచక్రవాహనంలో కూరగాయల కోసం మార్కెట్‌కు వచ్చి వాహనాన్ని పార్కింగ్ చేసి కూరగాయలు కొనుగోలు చేసి వచ్చి చూడగా ద్విచక్రవాహనం కనిపించకపోవడంతో పట్టణంలో గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ ఇక్బాల్‌బాషకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఆదివారం కూడా పట్టణంలో రెండు ద్విచ క్రవాహనాలు చోరికి గురైనట్లు తెలిపారు. ద్విచక్రవాహదారులు కూడా అప్రమత్తంగా వుండాలని సైడ్‌లాక్ వేసి వుంచి వాహనాలను గమనిస్తుండాలన్నారు.

యూనివర్సిటీల్లో మూఢాచారాలు అవివేకం

-ప్రజాసైన్స్‌వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సురేష్

గుత్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : భారతరాజ్యాంగంలో ఆర్టికల్ 51 ఎహెచ్ ప్రకారం ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సిం దిపోయి హోమాల పేరిట యూనివర్సిటీల్లో మూఢన మ్మకాలు ప్రోత్సహించడం అవివేకం అజ్ఞానమని ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సురేష్‌బాబు విమర్శిం చారు. శ్రీకృష్ణదేవరాయయూని వర్సిటీలో జరిగిన మరణాల పట్ల మృత్యుంజయ హోమం నిర్వహించేం దుకు బోధన, బోధనేతర సిబ్బందితో డబ్బులు వసూ లు చేయడం దారుణమని ఆయన ఆరోపించారు. సమాజంలో ప్రజలు ఎదురొ ్కంటున్న సమస్యల పట్ల శాస్త్రీయపరిష్కారం చూపాల్సిన యూనివర్సిటీలో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం బాధాకరమ న్నారు. సమస్యలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి వాటి పరిష్కారం కనుగొనాలే తప్పా మూఢవిశ్వాసాలు ప్రోత్సహించడం తగదన్నారు. వైస్‌చాన్స్‌లర్ ఆదేశా లతో రిజిస్ట్రార్ సర్కులర్ జారీ చేయడం హేయమైన చర్యగా ఆయనఅభివర్ణించారు. ఈసంఘటనపై శాఖాప రమైన చర్యలుతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సోషియల్ మీడియా ద్వారా వాస్తవాలు చేరవేయండి

సోము వీర్రాజుతో మేడం వరప్రసాద్

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాత వార్త : బిజెపిపై జరుగుతున్న అసత్యప్రచారాలను తిప్పికొడుతూ సోషియల్ మీడియా ద్వారా ప్రజలకు వాస్తవాలు చేరవేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తెలిపినట్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేడం వరప్రసాద్ తెలిపారు. విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన శిక్షణా కార్యక్రమంలో మేడం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బూత్ స్వశక్తికరణ్ అభియాన్ రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రమంలో బూతుస్థాయి కమిటీల నిరా ్మణం, శక్తి కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. బిజెపి అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కార్యకర్త పాటుపడాలని వరప్రసాద్ పేర్కొన్నారు.

లేపాక్షిలో వైభవంగా చండీహోమం

పూర్ణాహుతి నిర్వహిస్తున్న ఆగమికులు

లేపాక్షి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయంలో సోమవారం దుర్గాదేవి అమ్మవారికి చండీహోమము నిర్వహించారు. ఈ చండీ యాగం ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి పర్యవేక్షణలో ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు నిర్వహించారు. యాగశాలలో హోమాలు నిర్వహించి దుర్గాదేవి, వీరభద్రస్వామి, రఘునాథస్వామి, పాపనాశేశ్వరస్వామి, ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహాల చుట్టూ ప్రదక్షిణ చేసి పూజలు నిర్వహించారు. అదే విధంగా శివపార్వతులను సింహవాహనంపై ఊరేగించారు. అభిషేకాలు, అర్చనలు, మహాపూర్ణాహుతిహోమము, పారవేటోత్సవం, తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్య క్రమంలో ముద్దిరెడ్డిపల్లికి చెందిన పామిశెట్టిశేఖర్, నాగభూషణరెడ్డి, రజనీకాంత్ దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా రాత్రిముత్యాలపల్లకి, కీలుగుర్రాలప్రదర్శన నిర్వహించారు.

దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న దృశ్యం

నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందిస్తాం

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:

నిర్వాసిత రైతులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశంలో పాల్గొన్న రైతులు, సంబంధిత అధికారులు

రైల్వేలైన్ల భూసేకరణకు సంబంధించి నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తామని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ భరోసా ఇచ్చారు. సోమవారం ధర్మవరం మండలం ధర్మవరం, రేగాటిపల్లికలకు చెందిన రైతులతో భూ సేకరణకు సంబంధించి జిల్లా స్థాయి చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ తిప్పేనాయక్, తహశీల్దార్ యోగేశ్వర దేవి, రైల్వే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎలీశా, సదరు పట్టాదారుల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధర్మవరం నందు రెండున్నర ఎకరాకు సంబంధించి 8 మంది రైతలు, రేగాటిపల్లి గ్రామాం నందు 5 మంది రైతులకు సంబంధించి 0.98 ఎకరాల విస్తీర్ణంలో భూసేకరణ చేపట్టడం జరిగిందన్నారు. భూ సేకరణ నందు భూమి కోల్పోయిన రైతులకు 2020 సెప్టెంబర్‌లో ధర్మవరం-పెనుకొండకు రైల్వే లైన్ల కొరకు ఈ భూసేకరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టాదారు రైతలు పాల్గొన్నారు.

రీచ్‌లనే గుర్తించ లేదు.. ఇసుకెలా సరఫరా చేస్తారు

అగళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మండలంలో దాదాపు 7 కిలోమీటర్ల విస్తీర్ణంలో సువర్ణముఖి నది ఉంది. గత 30 ఏళ్లుగా ఇసుక అక్రమ రవాణా దారులు స్వార్థపరులు దానిని ఖాళీ చేశారు. వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక ఇక్కట్లు అధికమయ్యాయి. రీచ్‌లను గుర్తించి ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుకను కొనుగోలు చేయాలి. లేదా ఎడ్ల బండ్ల ద్వారా ఇసుకను ఉచితంగా తోలుకోవచ్చు. అగళి మండలంలో ఇసుక రీచ్‌లనే గుర్తించలేదు. ఫలితంగా ఇళ్లనిర్మించుకునేవారు, మరుగుదొడ్లు నిర్మించుకునే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. కానీ నాడునేడు పనులకు అధికారుల అనుమతి మేరకు ఒకటి రెండు లోడులను వారు తోలుకునే విధంగా వెసులుబాటు కల్పించారు కానీ కొందరు స్వార్థ పరులు దీనిని ఆసరాగా చేసుకుని నాడు నేడు పనులకే కాక ఇతరులకు వేరేప్రాంతాలకు ఇసుకను సరఫరా చేస్తున్నారని జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, రాజన్న,రంగనాథ్ తదితరులు విమర్శించారు. అనుమతిస్తే ఇసుకను అందరికీ అనుమతించాలని కొందరికి అనుమతిస్తే.. సమస్య ఉత్పన్నమవుతోందని అధికారులు రీచ్‌లను గుర్తించి నిర్ణయించిన ధరకు ఇసుకను కొనుగోలు చేసే విధంగా చేపట్టాలని వీరు డిమాండ్ చేశారు. నాడు నేడు పనులకని ఇతరపనులకు, ఇతరులకు ఇసుకను సరఫరా చేస్తున్నారని తెలుగుదేశంపార్టీనాయకులు విమర్శించారు. దీనినిఅరికట్టి ఇసుకరీచ్‌లకు అనుమతి ఇచ్చి గుర్తించి అందరికీ ఇసుకఅందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ప్రభుత్వ భవనాలకని పెద్ద ఎత్తున ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. గతంలో ఇసుక అక్రమ రవాణా మూలంగా దశాబ్దాల మూలంగా మండలంలోని చెరువులు నిండక ఎండిపోయాయి. బోర్లు, బావులు వేలాదిగా ఎండిపోయి కొబ్బరి అరటి చెట్లు నీరు లేక వెలవెలబోయాయి. మూడు దశాబ్దాల అనంతరం సంవృద్ధిగా వర్షాలుకురిసి మండలంలోనిచెరువులు నీటితో కళకలలాడుతున్నాయి. ఉన్నఇసుకను మనమందరం రక్షించుకోవాలి, కావున నాడునేడు పనులకు అధికారులు అనుమతించిన మేర తోలుకుని ఇల్లు నిర్మించుకునే వారికి మరుగుదొడ్లు లాంటివి భవనాలు నిర్మించుకునే వారికి రీచ్‌లను గుర్తించి వారికి కూడా సరఫరాచేయాలని డిమాండ్‌చేశారు. ప్రకృతిసంపదను పరిరక్షించుకుంటనే అందరికీ అనుకూలంగా ఉంటుందన్నారు. ముందుగా మనం చేయాల్సింది చీర్‌లను గుర్తించాలని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు.

గుత్తిలో వరుస దారిదోపిడీలు

గుత్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : గుత్తి శివారు ప్రాంతంలోని జాతీయరహదారులపై వేర్వేరు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి దారిదోపిడీలు జరిగాయి. గుర్తుతెలియని అగంతకులు మోటర్‌సైకిల్‌పై వచ్చి బాటసుంకులమ్మదేవాలయం సమీపంలో డోన్‌కు చెందిన దస్తగిరి అనే లారీ డ్రైవర్‌ను మారణాయుధాయులతో బెదిరించి 40 వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ దోచుకున్నారు. అదేవిధంగా కొత్తపేట శివారు ప్రాంతంలో మరో లారీ డ్రైవర్‌ను బెదిరించి అతని వద్ద నుండి 15 వేల రూపాయలను లాక్కున్నారు. పత్తికొండ రహదారిపై బసినేపల్లి సమీపంలో మరొక లారీ డ్రైవర్‌ను బెదిరించి 20 వేల రూపాయల నగదు అపహరించారు. మోటర్‌సైకిల్‌పై ముగ్గురు వ్యక్తులు వచ్చి ఈ సంఘటనలకు పాల్పడడం గమనార్హం. కాగా ఈ సంఘటనల్లో దస్తగిరి అనే లారీ డ్రైవర్ మాత్రమే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కన్నుల పండువగా శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మరథోత్సవం

-వైభవంగా జరిగిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణోత్సవం

-రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

శ్రీ వీరభద్రస్వామి రథాన్ని లాగుతున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : వజ్రకరూరు మండల పరిధిలోని తట్రకల్లు గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రస్వామి వారి బ్రహ్మరథోత్సవం శ్రీ శుభకృత్ నామ సంవత్సరం మాఘ బహుళ అమావాస్య సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినం రోజు నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయ అర్చకులు మల్లికార్జునస్వామి, రాఘవేంద్రస్వామి ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా శోభాయమానంగా అలంకరించి మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా అందంగా ముస్తాబు చేసిన బ్రహ్మరథంలో కొలువుదీర్చి రథాంగ పూజలు నిర్వహించిన అనంతరం వీరభద్ర పాహిమాం అంటూ భక్తులు రథాన్ని లాగారు. రథోత్సవం దాదాపు అరగంటపాటు కొనసాగగా తిరిగి యథాస్థానానికి చేర్చారు. రథంపై భక్తులు అరటి, చీనీ కాయలు విసిరి మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా వజ్రకరూరు ఎస్ఐ వెంకటస్వామి సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శివలింగ లక్ష్మి, జయేంద్రరెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ ఛూర్మెన్ యం.డి.రమణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హామీ పత్రాలు పొందిన 566 మందికి పట్టాల పంపిణీ ఎప్పుడో..?!

-కొందరికే పట్టాలివ్వడానికి గుట్టుగా వ్యవహరిస్తున్నారంటున్న ప్రతిపక్షాలు

-ఇప్పటికే కొందరి నుండి హామీ పత్రాలు సేకరించారని చెబుతున్న వైనం

-కోర్టు కేసుల్లోవున్న భూమికి ఇప్పట్లో పరిష్కారం లభించకపోయినట్లేనా?

నాడు కోర్టు కేసులోవున్న భూమిలో గుర్తించిన లబ్దిదారులకు ఇచ్చిన హామీ పత్రం

ఉరవకొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : అర్హులుగా గుర్తించబడి ఇంటి పట్టాల పంపిణీకు సేకరించిన భూమి కోర్టు కేసుల్లో ఉన్న కారణంగా పట్టాలకు బదులు హామీ పత్రాలు పొందిన లబ్దిదారులందరికీ పట్టాలెప్పుడిస్తారన్న అంశం ఉరవకొండలో మళ్లీ తెరమీదకొచ్చింది. మరో ఏడాదిలోపు ఎన్నికలు రాబోతుండగా దాదాపు రెండేళ్ల క్రితం హామీ పత్రాలు పొందిన మా గూర్చి ఆలోచించాలని లబ్దిదారులు కోరుతున్నారు. అయితే హామీ పత్రాలు పొందిన వారిలో తమకు అనుకూలంగా ఉన్నవారు కొందరికే గుట్టు చప్పుడు కాకుండా పట్టాలివ్వాలని అధికార పార్టీ నాయకులు రంగం సిద్ధం చేస్తున్నారని ప్రధాన ప్రతిపక్షంతోపాటు విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికే కొందరు గత కొన్ని రోజులుగా మీకు పట్టాలిస్తామని కొందరు లబ్దిదారుల నుండి హామీ పత్రాలు సేకరిస్తున్నారని ఆయా పార్టీలు చెబుతున్నాయి. జగనన్న లేఅవుట్లలో పట్టాలు పంపిణీ చేయగా అక్కడక్కడా ఖాళీగావున్న స్థలాల్లో కొందరికి మాత్రమే రహస్యంగా పట్టాలిచ్చే ప్రక్రియ కొనసాగుతోందని ఇస్తే అందరికీ పట్టాలివ్వాలని ఇలా చేయడం భావ్యం కాదని హామీ పత్రాలు పొందిన వారందరూ పేదలేనని వివక్ష చూపవద్దని కోరుతున్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోవున్న సమయంలో ఉరవకొండ పట్టణంలో ఇందిరమ్మ పథకం 3వ విడత కింద నాడు 88.36 ఎకరాల భూమిని సేకరించగా అందులో 28.71 ఎకరాలకు సంబంధించిన భూమికి చెందిన యజమానులు పరిహారం విషయంలో ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ కోర్టును ఆశ్రయించారు. ఇందులో సర్వే నంబర్ 575ఎ/ఎలోని 1.2 ఎకరాలు, సర్వే నంబర్ 575 ఎ/సిలోని 3.1 ఎకరాలు, సర్వే నంబర్ 603/7లోని 6.22 ఎకరాలు, సర్వే నంబర్ 577బి/2లోని 6.69 ఎకరాలు, సర్వే నంబర్ 628-2/3లోని 3.5 ఎకరాలు, సర్వే నంబర్ 589/5లోని 8.0 ఎకరాల భూమి ఉంది. ఈ క్రమంలోనే గత 2021 జూన్ 5వ తేదీన ఇదివరకు సేకరించిన భూమితో పాటు నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద సేకరించిన భూమిలో నూ జంబ్లింగ్ పద్ధతిన లబ్దిదారులు దాదాపు 2,800 మందికి పట్టాలు పంపిణీ చేశారు. కోర్టు కేసులోవున్న భూమిలోని 566 మందికి పట్టాలు పంపిణీ చేయకపోగా నాడు వారు ఆందోళనకు గురి కాకుండా హామీ పత్రాలు పంపిణీ చేశారు. రెండేళ్లు కావస్తున్నా కోర్టు కేసులు పరిష్కారం కాకపోగా మా చేతికి పట్టాలెప్పుడొస్తాయని పేదలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈక్రమంలోనే కొందరికి మాత్రమే పట్టాలు ఇవ్వాలని చూస్తున్నారన్న విషయమై పట్టణంలో చర్చ కొనసాగుతుండటంతో హామీ పత్రాలున్న వారు ఆందోళనకు గురవుతున్నారు. జగనన్న లేఅవుట్లలో ఖాళీ స్థలాల్లో హామీ పత్రాలిచ్చిన వారికి పట్టాలిచ్చి స్థలాలు చూపే ప్రక్రియపై రెవిన్యూ అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

22న వైఎస్సార్ సీపీ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు

-ఎమ్మెల్సీ, ఎన్నికల వైఎస్సార్ సీపీ పరిశీలకులు వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : వైఎస్సార్ సీపీ బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, టీచర్స్ అభ్యర్థి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం ఈనెల 22వ తేదీన బుధవారం ఉదయం 11 గంటలకు అనంతపురంలో జరుగుతుందని ఎమ్మెల్సీ, ఎన్నికల వైఎస్సార్ సీపీ పరిశీలకులు వై.శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వై.శివరామిరెడ్డి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ నామినేషన్ల దాఖలు కార్యక్రమానికి పశ్చిమ రాయలసీమ జిల్లాల్లోని పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు, ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో అనేక సమస్యలు ఎదురవుతున్నప్పటికీ మోక్కవోని దీక్షతో ముఖ్యమ ంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్ని రంగాల్లో రాష్ట్ర సమగ్రాభివృద్ధికై శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. కరోనా మహమ్మారి వంటి సంక్షోభంలోనూ ప్రజల ఆరోగ్యం, ఉపాధికి లోటు రాకుండా అండగా నిలిచారన్నారు. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పాలనను ప్రజలకు చేరువ చేశారన్నా రు. ఇళ్లు లేని దాదాపు 32 లక్షల మందికి ఇళ్లు నిర్మిస్తున్నారన్నారు. రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి పాలన వికేంద్రీకరణలో భాగంగా కర్నూల్‌లో న్యాయ రాజధానికి కృషి చేస్తున్నారని ఆయన మద్దతుగా నిలువాల్సిన అవసరం ఉందన్నారు. అందరికీ అందుబాటులోవుండే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ స్థానం అభ్యర్థి రామచంద్రారెడ్డిను బలపర్చి మోదటి ప్రధాన్యత ఓటువేసి గెలిపించుకుందామని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు.

ఈశ్వరమ్మ ఆలయం రోడ్డులో 4 రోజులుగా వెలుగని వీధి దీపాలు

అంధకారంగావున్న శ్రీ ఈశ్వరమ్మ ఆలయ రోడ్డు

ఉరవకొండ, ఫిబ్రవరి 20 ప్రభాత వార్త : పట్టణంలోని శ్రీ ఈశ్వరమ్మ ఆలయానికి వెళ్లే రోడ్డులో గత 4 రోజులుగా వీధి దీపాలు వెలుగక పోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇందిరానగర్ మోదలు ఆలయం వరకు ఒక్క వీధి దీపం కూడా వెలుగకపోవడంతో ఆలయానికి వచ్చే భక్తులు, ప్రధాన రహదారి నుండి ఇందిరానగర్‌కు వెళ్లే ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ముళ్లచెట్లు ఉండటంతో విషకీటకాలు ఎక్కువగా సంచరిస్తుంటాయని వీధి దీపాలు వెలిగేలా పంచాయతీ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

నంజప్ప మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాలగుండ్ల


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

గోరంట్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మండలంలోని వడిగేపల్లి పంచాయతీ పుల గుర్లపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త శంకర తం డ్రి అయిన నంజప్ప అనారోగ్యం తో మృతి చెందగా విషయం తెలుసుకు న్న పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ సోమవారం పులగుర్లపల్లి గ్రామానికి చేరుకుని నంజప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, ఎంపిపి ప్రమీలమూర్తి, వైస్ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, గోరంట్ల సర్పంచు సరోజానాగేనాయక్, బాబుర

03ATP20_03ATP20.qxd 20-02-2023 PM 11:18 Page 1

ఫిబ్రవరి 22న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

- విగ్రహ ఏర్పాటకు కృషి చేయండి - ఏపి రెడ్డి సంఘాల రాష్ట్ర కోఆర్డినేటర్ గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఏపి రెడ్డి సంఘాల రాష్ట్ర కోఆర్డినేటర్ గంగులకుంట నరేష్కుఉమార్‌రెడ్డి సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటీష్ వారిని ఎదిరించి, వారికి మూడు చెరువుల నీళ్తు తాగించిన స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి తెలుగు విప్లవ కారుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, తొలి స్వాతంత్ర్య ఉద్యమానికి 100 సంవత్సరాలు ముందే దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారిని ఎదిరించి వారికి ముచ్చెమటలు పట్టించాడన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 1847 ఫిబ్రవరి 22వ తేది జెర్రేటి వద్ద బహిరంగంగా ఉరి తీసిందిబ్రిటీష్ ప్రభుత్వం. స్వాతంత్ర్యం కోసం పోరాడే విప్లవకారులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా 1877వరకు ఉయ్యాల వాడ నరసింహారెడ్డి తలని కోయలకుంట్ల కోటలో ఉరికొయ్యకు వేలాడదీశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉయ్యాల వాడ నరసింహారెడ్డి వర్ధంతిని 22వ తేదిన అధికారికంగా నిర్వహజంచేలా చర్యలు తీసుకుందన్నారు. అన్ని సచివాలయాలు, మండల ప్రభుత్వ కార్యాలయాలు, తాలూకా ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా ప్రభుత్వ కార్యాలయాలలో ఉయ్యాల వాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశిదంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేశ భక్తులు, ఉయ్యాల వాడ నరసింహారెడ్డి వారసులైన రెడ్డి కులస్తులు, స్థానిక -ప్రాంతీయ రెడ్డి సంఘాలు ఫిబ్రవరి 22వ తేది ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి వర్ధంతి సందర్భంగా పెద్ద ఎత్తున నివాళులు అర్పించి, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహాల కృషి చేయాలని కోరారు.

గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి

దళితుల ఇళ్ల స్థలాలు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారు

- న్యాయం కోసం సాకే నరేష్ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

దళితుల ఇళ్ల స్థలాలు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని వీరి అరాచకాగడాలకు అడ్డుకట్ట వేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని పలు చోట్ల ఎస్సీ, ఎస్టీల ఇళ్లను భూ కబ్జా దారుల నుంచి కాపాడాలని ఆర్డిఓ కార్యాలయం ముందు జేఏసి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. కష్టపడి కూలీ పనులు చేసి సొంత ఇల్లు ఏర్పరచుకుంటే బలవంతంగా కాజేయడం అన్యాయమన్నారు. అవసరాలకు అరకొర అప్పులిచ్చి అధిక వడ్డీ వసూలు చేస్తూ చివరికి ఇల్లు గుంజుకోవడం ఏమిటని ప్రశ్నించారు. అమాయకులను టార్గెట్ చేసుకుని ఇల్లు ఉందనే అప్పులు ఇస్తారు, వారం నెల వడ్డీలకు జమా చేసుకుని ఇల్లు ఖాళీ చేయి స్తున్నారని వాపోయారు. చివర ప్రాంతాల్లోని టీవీ టవర్, చంద్రబాబు కొట్టాలు, కురుగుంట, కక్కలపల్లి రూరల్, మధర్ థెరిస్సా కాలనీ తదితరాల్లో ఎక్కువగా ఇలంటివి జరుగుతున్నాయన్నా రు. చివరగా అనంతపురం తహశీల్దారు శ్రీధర్‌మూర్తిని కలిసి ఇల్లు స్థలాలు కబ్జాలకు గురైన వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మన్నల శివయ్య, రేకులకుంట రామాం జినేయులు, రామకృష , దొడ్డి ఈశ్వరయ్య, పసులూరు కుమార్, పలు కాలనీల ఇల్లు స్థలాల బాధితులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాకే హరి

మారుపేరుతో తప్పించుకు తిరుగుతున్న నింధితున్ని అరెస్టు చేసిన పోలీసులు

అనంతపురం క్రైం,

ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పేరు సైతం మార్చుకుని 16 సంవత్సరాలుగా హైదరాబాద్‌లో తలదాచు కుంటున్న ఓ నింధితుడిని అనంతపురం వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. 2006 సంవత్సరంలో అనంత పురం 1 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో స్థానిక టివి టవర్ ప్రాంతానికి చెందిన షేక్ మహబూబ్ బాషా నింధితుడు, ఇతను కోర్టుకు హాజరు కాకుండా హైదరాబాద్ బిహెచ్ఇఎల్ ప్రాంతంలో తలదాచుకునేవాడు. కొత్తపల్లి శ్రీనివాసులుగా పేరు మార్చుకుని ఆధార్‌కార్డు కూడా ఇదే పేరును తీసుకున్నాడు. అయినా అనంతపురం పోలీసులు వదల్లేదు. నిఘా పెట్టి షేక్ మహబూబ్ బాషాను అరెస్టు చేశారు. ఈ కేసు (ఎల్‌పిసి)లో ఎన్‌బిడబ్ల్యూను అమలు పరిచిన అనంతపురం డిఎస్పీ జి.ప్రసాదరెడ్డి, సిఐ రవిశంకర్‌రెడ్డి, సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.

నింధితున్ని చూపుతున్న పోలీసులు (వృత్తంలో వ్యక్తి)

పిటీషనర్ల సమస్యలకు చట్ట పరిధిలో పరిష్కారంచూపండి

- జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం,

ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి సోమవారం స్పందన కార్యక్రమంలో 55 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజలు తమ బాధలు, సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని పిటీషన్లు అందజ శారు.పతి పిటీషనర్‌తో జిలా లె స్పీ ముఖాముఖిగా మాట్లాడారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, చిన్నచిన్న రస్తా వివాదాలు, తదితర సమస్యలను విన్నవించారు. చట్టపరి ధిలో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. దేవాచారిటబుల్ ట్రస్టు సహకా రంతో భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

పిటీషనర్ల సమస్యలను వింటున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

మహా మృత్యుంజయ యాగం నిర్వహించడాన్ని ఎబివిపి మనస్ఫూర్తిగా స్వాగతిస్తోంది

- ఏబివిపి నాయకులు వాల్మీకి చెన్నయ్య

ఎస్కేయూ,

ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సి టీలో ఇటీవల కాలంలో ఉద్యోగులు వరుసగా మరణిస్తున్న విషయం అందరికీ విధితమే. ఉద్యోగుల సం క్షేమం కోసం యూనివర్సిటీ అధి కారులు నిర్వహిస్తున్న మహా మృ త్యుంజయ యాగాన్ని నిర్వహించటాన్ని ఎబి విపి మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని ఎబివిపి నాయకులు వాల్మీకి చెన్నయ్య అన్నారు. ఉద్యోగుల క్షేమం కోసం నిర్వహిస్తున్న యాగానికి కొంత మంది మతం రంగు పులుముతూ అడ్డుకునే ప్రయత్నం చేయటాన్ని ఎబివిపి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి రాయలసీమ చిన్నా శ్రీరామ్, యుగంధర్, బాబు, కమలాకర్, ప్రసాద్, రుషి, ఇంద్ర, దివాకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మద్దతు తెలుపుతున్న ఎబివిపి నాయకులు

తెలుగు దేశం పార్టీ కార్యాలయంపై దాడిని ఖండించిన డేగల

శింగనమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గన్నవరం తెలుగుదేశ ంపార్టీ కార్యాలయంపై సోమవారం వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు దాడి చేయడాన్ని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. తెలుగుదేశం పార్టీ నాయకుడు చిన్నాపై దాడికి నిరసనగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పోలీస్‌స్టేష న్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇది జీర్ణించుకోలేని వైసీపీ నేతలు సాయంత్రం పార్టీ కార్యాలయంపై దాడి చేయడం, ఫర్నీచర్లు, కంప్యూటర్లు, స్థానిక నాయకుల వాహనాలకు నిప్పంటించడం దారుణమని దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.

డేగల కృష్ణమూర్తి

వివాహాలకు ఆర్థిక సాయం

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడు గ్రామ నివాసి తలారి నాగవేణి, తలారి పుల్లన్న కుమారుడు శ్రీనివాసులు వివాహానికి కల్లుమడి గ్రామానికి చెందిన సువర్ణ, నాగేంద్రకుమార్తె స్వప్న వివాహానికి ఒక్కొక్కరికీ రూ.10వేల చొప్పున సోమవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషమని వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపినేతలు దాసరి గంగాధర్, మాజీ ఎ ంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ, బెస్త నారాయణస్వామి, దేరంగుల శంకరయ్య, రంగస్వామి, ఆకులేడు పవన్, అక్బర్, సుధాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ స్థానాల్లో కాపులకు మొండి చేసి చూపిన వైసీపీ

- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్

అనంతపురం అర్బన్,

ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

స్థానిక సంస్థలు, శాసన సభ్యులు, గవర్నర్ కోటాలో భర్తీ చేయాల్సిన 18 ఎమ్మెల్సీ స్థానాల్లో కాపులకు వైసీపీ ప్రభుత్వం మొండి చేయి చూపిందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసి, ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని తాము తప్పు పట్టడం లేదని, అయితే రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కాపులను విస్మరించడం వైసిపికి కాపుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. వైసీపీ పార్టీలో ఉన్న కాపు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పవన్ కళ్యాణ్‌పై నోరు వేసుకుని పడిపోవడమే తప్ప కాపు జాతికి రాజకీయ ప్రాధాన్యత 18 స్థానాల్లో కనీసం ఒక్కరికీ కూడా అవకాశం కల్పించక పోయిన నోరెత్తి మాట్లాడలేకపోతున్నారని దుయ్యబట్టారు. వైసీపీలోని కాపు నాయకులు ఇప్పుడైనా బుద్ధి తెచ్చుకుని కాపులకు సముచిత స్థానం దక్కేల కృషి చేయాలని హితవు పలికారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని కాపుల మీకు తగిన గుణపాఠం చెబుతారని పత్తి చంద్రశేఖర్ హెచ్చరించారు.

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్

నాయీబ్రాహ్మణులకురాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

- టిడిపి బిసి నాయకులు ఎం.ఆదినారాయణ

శింగనమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో నాయీబ్రాహ్మణుల కురాజకీయ ప్రాధాన్యత కల్పించాలని టిడిపి బిసి నాయకులు ఎం.ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ సోమవారం ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థులలో ఒక్కరు కూడా నాయీ బ్రాహ్మణులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించక పోవ డం దారుణమని, పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు కచ్చితంగా నాయీబ్రాహ్మణులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో బిసిల ఓటు బ్యాంకులో అధిక శాతం ఉన్న నాయీ బ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించక పోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి నామినేటెడ్ పదవుల్లో నాయీ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలన్నారు.

ఆదినారాయణ

గూగూడు కుళ్లాయిస్వామిని దర్శించుకున్న పరిటాల శ్రీరామ్

నార్పల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలంలోని గూగూడు గ్రామంలో వెలసిన శ్రీగూగూడు కుళ్లాయిస్వామి, శ్రీఆంజనేయ స్వామి ఆలయాలను సోమవారం టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి, ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవం తం కావాలని స్వామివారికి వారు ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్ర మంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వారు ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం రామాపురం గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరయ్యారు.

కుళ్లాయిస్వామిని దర్శించుకుంటున్న పరిటాల శ్రీరామ్

ప్రధాన రహదారిపై స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి

నార్పల రూరల్,

ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ముందు వున్న ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా వుందని దీంతో రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నార్పలకు చెందిన సీనియర్ పాత్రికేయుడు లక్ష్మినారాయణ, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయు దుకు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఉదయం సాయంత్రం పిల్లలు పాఠశాలకు వెళ్లి వస్తున్న సమయంలో వాహనాల వేగం కారణంగా ప్రమాదం జరిగే అవకాశం వుందన్నారు. ఏదైనా ప్రమాదాలు జరగకముందే తగిన జాగ్రత్తలు తీసుకుని రహదా రిపై స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

వినతిపత్రం అందచేస్తున్న పాత్రికేయుడు

చాట్‌బాట్ సేవకులకు డ్రస్ కోడ్

అనంతపురం క్రైం,

ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అనంతపురం పోలీస్ చాట్ బాట్ టెక్నికల్ విభాగం సిబ్బందికి ప్రత్యేక డ్రస్ కోడ్‌ను ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి సోమవారం అంద జేశారు. పోన్లు పోగొట్టు కున్న బాధితుల కోసం జిల్లా ఎస్పీ వినూత్నంగా ఆలోచించి చాట్ బాట్ సేవలు ప్రారంభించి రూ.8.63 కోట్ల విలువ చేసే 5,325 మొబైల్ ఫోన్లను అందజేశారు. ఫోన్ బాధితులకు న్యాయం చేయడంలో తీవ్ర కృషి చేస్తున్న చాట్‌బాట్ టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్ యాదవ్ ఆధ్వర య్యంలో సిబ్బంది 15 మందిని అభినందిస్తూ ఈ ప్రత్యేక డ్రస్ కోడ్ కలిగిన దుస్తులను అందజేశారు.

చాట్‌బాట్ సేవకులకు డ్రస్ కోడ్

బిసిలకు రాజ్యాధికారంలో వాటా సీఎం జగన్ ఘనత

- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన వైసీపీ ముఖ్య నేతలు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో వాటా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని వైసీపీ ముఖ్య నేతలు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు అత్యధిక స్థానాలు కేటాయించడాన్ని హర్షిస్తూ జిల్లా వైకాపా కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి వైసీపీ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర బిసి క మిషనర్ సభ్యులు కిష్టప్ప, రాష్ట్ర ఉర్దూ అకాడమీ, యాదవ కార్పోరేషన్, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్‌లు నదీమ్ అహ్మద్, హరీష్ యాదవ్, చామలూరు హరిత, నగర మేయర్ వసీంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చట్ట సభల్లో బడుగు బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. చట్టసభల్లో ప్రాధాన్యత లేని కులాలకు కూడా స్వాతంత్ర్య భారత దేశ చరిత్రలో తొలిసారిగా శాసనమండలి సభ్యులుగా అవకాశం కల్పించి బడుగు బల హీన వర్గాల బాంధవుడిగా చరిత్రలో నిలిచారన్నారు. టీడీపీ నేతలు బడుగు బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా వాడుకుంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బిసిలను బ్యాక్‌బోన్ క్యాస్టులుగా గుర్తిస్తూ వార్డు మెంబర్ స్థాయి నుంచి రాజ్య సభ సభ్యుల వరకు బడుగు బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట బడుగు బలహీన వర్గాలు అన్ని వేళలా నడుస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, వైసీపీ నేతలు చింతకుంట మధు, పెన్నోబిలేసు, రిలాక్స్ నాగరాజు, గోగుల పుల్లయ్య, అనిల్‌కుమార్‌గౌడ్, చామలూరు రాజగోపాల్, మహిళా నేతలు శ్రీదేవి, రాధా యాదవ్, మునీరా, కార్పోరేటర్లు శ్రీనివాసులు, అనీల్‌కుమార్‌రెడ్డి, బాబాఎ ్కృద్దీన్, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న వైసీపీ నేతలు

సమాజంలో మార్పు తీసుకురావడమే కమ్యునిస్టుల పని

- సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

అనంతపురం అర్బన, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సమాజంలో మార్పు తీసుకురావడమే కమ్యునిస్టుల పని అని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పేర్కొన్నారు. సోమవారం సిపిఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నేషనల్ పార్క్ దగ్గర పార్టీ సభ్యులకు సానుభూతిపరులకు 700 మందికి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ.. సిపిఎం పార్టీ పేద ప్రజల కోసం, మెరుగైన సమాజం కోసం, అందరూ బాగుండాలని పోరాటం చేస్తుందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పేదలకు ఉండటానికి ఇల్లు, కట్టుకో వడానికి బట్ట, తినడానికి తిండి కల్పిస్తామని చెప్పి నేటికీ 75 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికీ కూడా పేదలు ఈ మూడింటికి దూరంగా ఉన్నారని అందుకే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోపేదలకు ఒక గూడు ఉండాలని భూ పోరాటాలు చేసి ప్రభుత్వ భూ ముల్లో గుడిసెలు వేసుకుని ఉంటున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమ లో సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, నగర నా యకులు ప్రకాష్, మసూ ద్‌బా బు, వలీ, ప్రసాదు, ఎన్టీఆర్ శీనా, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శిలు బాలబు, వెంకట నారాయణ, రాజీవ్ కాలనీ ఎంపిటిసి సభ్యురాలు రమీజా, రజక సంఘం నాయకులు నాగభూషణం, డివైఎఫ్ఐ జిల్లాకార్యదర్శి నరసింహారెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఆటో యూనియన్ నాయకులు శివ, నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు డేవిడ్, వెంకట్, రామాంజి, షరీఫ్, శ్రీరామ్, వలీ, రఫీ, నాగేంద్ర, కృష్ణ, రవీంద్ర, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు లాలె మ్మ, చంద్రకళ, మాబ్జీ, మాబ్జాన్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రత్నకు నివాళులు అర్పించిన ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ప్రముఖ సినీ నటుడు నందమూరి తారకరత్న చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో తారకరత్న చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాటాడుతూ.. తారకరత్న మరణం సినీ లోకానికి, తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. నిరంతరం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి సేవలందించారని రాబోయే ఎన్నికల్లో తాను కూడా టిడిపి తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే కోరిక బలంగా ఉండేదని పేర్కొన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో చురుగ్గా పాల్గొన్నారు. తీవ్ర గుండె పోటుతో ఆసుపత్రిలో కోలుకుంటున్నారన్న తరుణంలో మరణించడం బాధిం చిందన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మారు తికుమార్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ, ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, అధికార ప్రతినిధి సరిపూటి రమణ, వాణిజ్య విభాగం కార్యదర్శి కూచిహరి, బుల్లె శివబాల, నారాయణస్వామి యాదవ్, గోపాల్‌గౌడ్, కుంచెపు వెంకటేష్, జయం బాషా, ఈడిగ శ్రీనివాసులు, వెంక టేష్, తోట పవన్, మనోహర్, ముత్యాలు, సున్నం శ్రీనివాసు లు తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

మృత్యుంజయ హోమం సర్కులర్‌ను వెనక్కి తీసుకోవాలి - ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్కేయూ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్స్‌లర్ రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్య ఆదివారం రోజు మృత్యుంజయ హోమాన్ని జరపాలని టీచింగ్ ఫ్యాకల్టీ 500 రూపాయలు, నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ 100 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇచ్చినటువంటి సర్కులర్ వివాదాస్పదమైందని యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర ంయలో పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ యూనివర్సిటీలోని సైన్స్ బిల్డింగ్ వద్ద ధర్నా నిర్వహించి నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ వివాదాస్పద సర్కులర్‌ను వ్యతిరేకిస్తూ విసి రామకృష్ణారెడ్డికి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్య చంద్ర జిల్లా కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ.. విద్యకు నిలయంలో ఉన్నటువంటి యూనివర్సిటీ దేశంలో యువతను ఉన్నతమైన స్థానానికి తీసుకుని వెళ్లవలసిన విసి రామకృష్ణరెడ్డి, అధ్యాపకులు మూఢనమ్మకాలతో విద్యారులను పక్కదారి పట్టించే విధానంలో భాగంగా మృత్యుంజయ హోమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పుట్టపర్తి జిల్లా కార్యదర్శి బాబావలి, అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి తరిమెల గిరి, నాయకులు హర్షకుమార్, పవనీష్‌రెడ్డి పాల్గొన్నారు.

విసికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యను బోధించాల్సిన విశ్వవిద్యాలయాల్లో మూఢ విశ్వాసాల పేరిట హోమాల..?

ఎస్కేయూ,

ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

విద్యను బోధించాల్సిన విశ్వవిద్యాలయాల్లో మూఢ విశ్వాసాల పేరిట హోమాల..? అంటూ ఎఐఎస్ఎ నాయకులు పేర్కొన్నార. సోమవారం ఈ సందర్భంగా ఎఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు వేమన, కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. యూనివర్సిటీ అధికారులు మతి భ్రమించి ప్రవర్తింస్తున్నారని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో వరుస మరణాలు సంభవిస్తున్నాయనే ఉద్దేశ్యంతో మరణాలను అరికట్టడానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ జారీ చేసిన టువంటి మృత్యుంజయ హోమం ఉత్తర్వుల పేరిట యూనివర్సిటీ అధికారుల నుంచి డబ్బులు వసూలు చేసి హోమం చేయాలనే నిర్ణయాన్ని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోషియేషన్ తరుపున ఖండిస్తున్నాం. ఎంతో ఉన్నత చదువులు చద

04ATP20_04ATP20.qxd 20-02-2023 PM 11:16 Page 1

ఓ ఐసిడిఎస్ ప్రాజెక్టులో జరిగిన అవినీతి భాగోతానికి విచారణకు రానున్న ఆర్జేడి పద్మజ

- రెండు మండలాలకు చెందిన సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కార్యకర్తలకు పిలుపు

- ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కిన సిడిపిఓ

కదిరి టౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః సత్యసాయి జిల్లా పరిధిలోని ఓ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఇటీవల అంగన్‌వాడీ కేం ద్రాలకు ప్రభుత్వం అద్దె బిల్లులకు నిధులను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో రెండు మం డలాల్లో ప్రభుత్వ భవనాలకు సైతం అద్దె బిల్లులను సంబంధిత సిడిపిఓ మంజూరు చేసినట్లు సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతోపాటుగా మరో రెండు పక్కమండలాల్లో సూపర్‌వైజర్లపై, అంగన్‌వాడీ కార్యకర్తలపై ఒత్తిడి తీసుకువచ్చి వారిని కూడా ఈ అవినీతి తంతులో బాగస్వామ్యులు కావాలం టూ తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చినట్లు తెలిసింది. దీంతో సదరు సూపర్‌వై జర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహావేశాలకు లోనై ఫిబ్రవరి 10వ తేదీన సత్యసాయి జిల్లా పిడి లక్ష్మీకుమారికి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో ముఖ్యంగా ఆ ప్రాజెక్టులో 17 సంవత్సరాలు ఓ టైపిస్టు తిష్టవేసుకుని ఫెవికాల్ వీరునిగా ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే 2020, 21లో నియమితులైన దాదాపు 40 మందికి ఇంత వరకూ వేతనా లు అంది ంచడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2021 నుండి 2023 వరకూ రావాల్సిన కూరగాయల బిల్లుల చెల్లి ంపులో తీవ్ర జాప్యం చేస్తున్నట్లు అలాగే పదవీవిరమణ పొందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు రావాల్సిన రాయితీలు రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పీడి రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ కమీషనర్ అట్టాడ సిరికి నివేదిక అందచేసింది. దీంతో కమీషనర్ కర్నూలు ఆర్జెడి పద్మజను అవినీతి అక్రమాలపై ఎంక్వయిరీ చేయాల్సిందిగా లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేసింది. దీంతో నేడు(మం గళవారం) 21వ తేదీన ఆర్జేడి విచారణ నిమిత్తం కదిరి ప్రాజెక్టుకు వస్తున్నారు. ఇది ఇలా ఉం డగా ఆప్రాజెక్టులో పనిచేసే సిడిపిఓ నియంతలా వ్యవహరిస్తు ఏకపక్ష దోరణి అవలంబిస్తూ ఆదిపత్యం చెలాయిస్తున్నట్లు సర్వత్రా విమర్శలు గుప్పు మంటు న్నాయి. ఇటీవల ఆ ప్రాజక్టులో కొత్తగా ఇద్దరు సూపర్‌వైజర్లు నియమి తుల య్యారు. అయితే ఇంత వరకూ వారు ఇటు మున్సిపల్ చైర్‌ప ర్సన్‌కు కాని, కమీషనర్‌కు కాని తెలియకపోవడం కొసమెరుపు. చివరకు నోటీసు బోర్డులో సైతం కొత్తగా నియమితులైన సూపర్‌వైజర్లు నియామక ఉత్తర్వులు లేకపోవ డం గమనార్హం. మరీ ముఖ్యంగా ఆ ప్రాజెక్టు పరిధిలో నెలలో మూడు సార్లు రవాణా చేయాల్సి ఉంది అయితే రెండు దఫాలు మాత్రమే కోడి గుడ్లు రవా ణా చేసి రికార్డుల్లో మూడు దఫాలుగా సరఫరా చేసినట్లు రవాణా బిల్లులు సృష్టించి సదరు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై మింగేస్తున్నట్లు సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అంశాలపై విచారణకు వచ్చే ఆర్జేడి దృష్టి సారించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వైభవంగా హేంజేరు సిద్ధేశ్వరస్వామి అగ్ని గుండం

- భారీగా తరలివచ్చిన ఆంధ్ర, కర్నాటక భక్తులు

అమరాపురం, ఫిబ్రవరి 20 ప్రభాతార్త

మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్ధేశ్వరదేవాల యం నందు సోమవారం అగ్ని గుం డం కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా ఆలయ అర్చకులు తెల్లవారుజామునే స్వామి వారికి పంచా మృతాభిషేకం మహా మంగళర హారతి వంటి నిర్వహించి పలు పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అగ్ని గుండం పూజా కార్యక్రమానికి ఆంధ్ర, కర్నాటక, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో విచ్చేసి అగ్ని గుండం నందు దూపం వేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే డాక్టర్. తిప్పేస్వామి విచ్చేసి అగ్ని గుండం కార్యక్రమాన్ని ప్రారంభించి దూపం వేసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. అదే విధంగా పెనుకొండ డిఎస్పీ మహబూ బోపీరా, డిఎల్‌పిఓ బాలాజీ కుటు ంబ సమేతంగా విచ్చేసి సిద్ధేశ్వర స్వామిని దర్శించుకుని పలు పూజలు, అభిషేకాలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మం జునాథ్, ఈఓ నాగేంద్రప్రసాద్‌లు విచ్చేసిన ప్రముఖులకు సన్మానం చేశారు.

అగ్ని గుండం ప్రారంభం చేస్తున్న ఎమ్మెల్యే దృశ్యం

తాగునీరు మజ్జిగ అందిస్తున్న దృశ్యం

పోలీసుల చే బందోబస్తు

ఈ కార్యక్రమం నందు సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి నరేష్‌బాబు లు పాల్గొన్నారు. అదే విధంగా బెంగళూ రుకు చెందిన హలుకూరుకు చెందిన శ్రీధర్ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులకు దేవాలయ ప్రాంగణంలో మజ్జిగ, తాగునీటి సౌకర్యం కల్పించారు. ఇందులో హలుకూరు కాంతరాజ్, మాజీ ఎంపిటిసి శివకుమార్, సుబ్బా రావు, హితే ంద్ర తదితరులు పాల్గొన్నారు. సిద్ధేశ్వర హార్డ్‌వేర్స్ తిప్పేస్వామి కూడా తాగునీరు ఏర్పాటు చేశారు. అన్నదాన కేంద్రం నందు విచ్చేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మడకశిర సిఐ సురేష్‌బాబు ఆధ్వ ర్యంలో అమరాపురం ఎస్ఐ వెంకటేశ్వర్లు, మడకశిర ఎస్ఐ నాగేంద్ర, గుడబండ ఎస్ఐ మునిప్రతాఫ్, రొళ్ల ఎస్ఐ వెంకటరమణ, అగళి ఎస్ఐ లావణ్య, ఏఎస్ ఐ రామాంజినేయులు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేసులు సిబ్బంది తో గట్టి బందోబస్తు నిర్వహించారు.

హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనం శింగనమల మసూద్ గాజీ దర్గా

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా మండలకేంద్రంలో వెలిసిన మసూద్ గాజీ దర్గా నిలిచిందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొ న్నారు. ఆదివారం రాత్రి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిలు మసూద్ గాజీ స్వామివారికి గంధం, చద్దర్, అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వామివారిని దర్శి ంచి ప్రార్థన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హిందూ ముస్లింలు కలిసి ఈ పండుగను ఘనంగా నిర్వహించడం గొప్ప విశేషమని, ఇది రాష్ట్రానికేకాదు దేశానికి ఆదర్శం కావాల న్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, గ్రామ సర్పంచు నాగ మునెమ్మ, వైస్ ఎంపిపి విజయ, వైసీ పీ నాయకులు డా.శివశం కర్‌రె డ్డి, నూర్ మహ్మద్, ఉపస ర్పంచు లక్ష్మినారాయణరెడ్డి, నాగ వర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎల్.నాగ రాజు, ఆలీబాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గంధం తీసుకొస్తున్న ఎమ్మెల్యే దంపతులు

ఉరుసులో గాజులు కొంటున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ప్రజాసేవలో జగనన్నకు తోడుగా ఉందాం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గృహసారథులు,వాలంటీర్లు,సచివాలయ కన్వీనర్లు,పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అందరూ వైస్సార్సీపీ కుటు ంబంలా సమన్వయతో పనిచేస్తు ప్రజా సేవలో సిఎం జగన్ మోహ న్‌రెడ్డికి తోడుగా ఉందామని శింగనమల నియోజక వర్గం ఎమ్మెల్యే జొన్నలగ్డ పద్మావతి పిలుపునిచ్చారు .సోమవారం బుక్క రాయస ముద్రం సమీపంలోని శ్రీ సాయిబాబ కళ్యా ణమండపంలో వాలం టరీలు,గృహసారతులు,సచివాలయం కన్వీనర్లకు శిక్షణా కార్యక్రం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావ తి,విద్యాశాఖ సలహాదారులు ఆలూరి సాంబ శివారెడ్డి, శింగనమల నియోజక వర్గం పరిశీలకులు రాజారెడ్డి,జిల్లా అధ్యక్షు లు పైలా నరసింహయ్య హాజరైనారు.

ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ప్ర తి 50 కుటుంబాలలో ప్రజలకు అందుతున్న పథకాలు వారి సమస్యలు తెలుసుకొని ,ప్రభుత్వ తరుపున మరింత చేరువయ్యే విదానాలను వివరిం చారు. జగనన్న తన పాదయాత్రలో ప్రజల కష్టాలుచూసి ఇచ్చిన హామీలను 99 శాతం అమలు పరిచారన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి తీసికెళ్ళి ఆ కుటుంబానికి చేరు వయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపీ మండల ఇన్‌చార్జి ఆలూరి రమ ణారెడ్డి, సీనియర్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, బుక్కరాయ సముద్రం సర్ప ంచు పార్వతి, ఎంపిపి సునీత, జడ్పిటీసీ నీలం భాస్కర్, జెసిఎస్ కన్వీనర్ బయ పరెడ్డి ,వైసిపినాయకులు ముత్యా లుశీనా, పూల నారాయణస్వామి, పెద్ద కొండయ్య,పురుషోత్తం, బుల్లేనారాయణస్వామి, చికెన్ నారాయణస్వా మి, ఎంపిటీసీ వెంకటలక్ష్మి ,లక్ష్మినారాయణ, రంగనాథ్‌రాయల్, చెదుళ్ళ శ్రీనివా సురెడ్డి,నీలారెడ్డిపల్లి శ్రీనివాసురెడ్డి, దయ్యాల కుంటపల్లి శివారెడ్డి, డీలర్లు సత్తి,భాస్కర్ ,గాంధీనగర్ ప్రసాద్ తోపాటు వివిధగ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు,వైసిపి నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగ్డ పద్మావతి

హాజరైయిన వాలంటరీలు ,గృహసారథులు,కన్వీనర్లు

వైభవంగా శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి రథోత్సవం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీబుగ్గరామ లింగేశ్వర స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవం వైభ వంగా జరిగింది. మొదట ఆలయం ఆవరణలో శివపార్వతుల కల్యాణాన్ని అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, శంకర య్యశర్మ, గిరీష్‌శర్మ, నందుస్వామి, జగదీ ష్‌శర్మ, గంగాధర్‌శర్మలు ఘనంగా నిర్వపి ంచారు. అనంతరం శ్రీబుగ్గరామ లింగేశ్వ రస్వామి, శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను రథంపై వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని నిర్వహించారు. రథోత్స వం మొదట గాంధీకట్ట నుండి ప్రారంభమైంది. మొదట ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి, ఆలయ ఇఒ నరసయ్య, డిఎస్‌పి విఎన్‌కె చైతన్య, సిఐ ఆనందరావు, ఎస్ఐ ధరణిబాబు, శివాలయం కమిటీ చైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు, శ్రీచింతల వేంక టరమణస్వామి ఆలయ కమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డిలు టెంకాయలు కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. వేలాది మంది భక్తుల నడుమ గాంధీకట్ట, మెయిన్‌బజారు, శ్రీఅభయాంజ నేయస్వా మి విగ్రహం సర్కిల్ మీదుగా భాజాబజంత్రీలు, మేళతాళాల మధ్య సాగిన రథోత్సవం తిరిగి గాంధీకట్ట వద్దకు చేరుకుంది. రోడ్డు వెంబడి భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు రథం లాగేందుకు ముందుకు వచ్చారు. ఉత్స వానికి హాజరైన వారు రథంపై పూలు చల్లుతూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. శివనామస్మ రణతో పుర వీధు లు మారుమ్రోగాయి. రథోత్సవంలో వరంగల్‌కు చెందిన వారిచే ఏర్పాటు చేసిన బోనాట కోలాటం ఆకట్టుకుంది. అలాగే రాజమండ్రి వారిచే ఏర్పాటు చేసిన శివవిశ్వరూప దర్శనము చిత్రం హాజరైన భక్తులను విశేషంగా ఆకర్షి ంచింది. రథోత్సవం సందర్భంగా డిఎస్‌పి విఎన్‌కె చైతన్య ఆధ్వర్యంలో సిఐ ఆనందరావు, ఎస్ఐ ధరణిబాబు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవంలో శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పోలి శెట్టి ఆంజనేయులు, శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయకమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, శివాలయం ఆలయ కమిటీ సభ్యులు అంబటి రాఘవేంద్రా రెడ్డి, రమేష్, హరిప్రసాద్, భగీరథమ్మ, లక్ష్మీదేవి, దేవాదాయ శాఖ సిబ్బ ంది ఆదినారాయణరెడ్డి, అర్చకులు, పెద్దఎ త్తున భక్తులు తదితరులు పాల్గొ న్నారు. తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాలు ప్రజలతో కిటకిటలాడాయి.

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

రథోత్సవంలో బోనాలతో ఆడుతున్న దృశ్యం

ఆకర్షణగా నిలిచిన పరమేశ్వరుని చిత్రం

దూకుడు పెంచిన దుద్దుకుంట

- ఒకే రోజు రూ.2.50 లక్షలకుపైగా వ్యక్తిగత సాయం - బాధితులకు గుళ్ళు, గోపురాలుకలయ తిరిగి శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి రూ.2.50 లక్షలకుపైగా ఆర్థిక సహాయం అందించి, తన ధాతృత్వాన్ని చాటుకు న్నారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో సోమవారం నాడు కలియతిరిగారు. ప్రచార ఆర్భాటాలకు తావు ఇవ్వని దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆపదలో ఉన్న సాటివారికి సేవ చేయడంలో మమేక మయ్యారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యవర్గ సభ్యులు ఎవరూ ఊహించని విధంగా అనూహ్యంగా పలువురు సాయం అంది ంచారు. వివిధ సందర్భాల్లో నష్టపోయిన వ్యక్తులను బట్టి 10 వేల నుండి రూ.50 వేల వరకు ఒక్కొక్క కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులకు హంద్రీనీవా ద్వారా కృష్ణ జిలాలు, నింపడంలో 860 కోట్ల నిధులు మంజూరు జీవో విషయంలో పుట్టపర్తి మీదుగా గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, 342 రహదారి, పుట్టపర్తి కేంద్రంగా ఐటి హబ్‌ఏర్పాటు వంటి అభివృద్ధి, బృహత్తర కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒప్పించి మెప్పించారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కారి సహకారంతో పుట్టపర్తిలో జాతీయరహదారులతో అనుసంధానం చేసేందుకు ఇతోదికంగా కృషి చేశారు.

ఆలయాలకు మొదలుకొని ఆవన్నులకు ఆర్థిక సాయం.... పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో బ్రాహ్మణపల్లి తాండాలో వెలసిన మారెమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణంలో తన వంతు సాయాన్ని ప్రకటించారు. సిఎం సహాయ నిధి నుండి 21 లక్షలకుపైగా ప్రభుత్వ సహాయ చెక్కులను బాధితులకు అందజేశారు. డిసి మంలం లింగాలపల్లికి చెందిన సోమశేఖర్ రెడ్డికి 10 లక్షలు, కొత్తచెరువు మండలం పోతుల కుంటకు చెందిన వడ్డె రామాంజినమ్మకు 5 లక్షలు, చాకలి రామాంజి నమ్మ కు రూ.3 లక్షలు, కొండ కమర్ల అబ్దుల్ కలాంకు రూ.3 లక్ష లు, సిఎం ఆర్ఎఫ్ చెక్కు లను అందజేశారు. ఎనుములపల్లి గ్రామానికి చెందిన నాయీ బ్రాహ్మణులు మహేష్ కుటుంబాన్ని, సుధాకర్ కుటుంబాన్ని పరామ ర్శించి వ్యక్తిగత సాయం అందిం చారు. పుట్టపర్తి పెద్ద బజారుకు చెందిన సోమశే ఖర్, జ్యోతి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. పెద్ద కమ్మవారిపల్లికి చెందిన అమ్మినేని శ్రీరాములు నాయుడు అనారోగ్యంతో బాధప డుతున్న లెక్కల రామసుబ్బయ్య నాయుడు కుటుంబాలకు పరామ ర్శించి సాయం అందించారు. పుట్టపర్తి మండలం జగరాజుపల్లికి చెందిన సర్పంచ్ వెంకటరెడ్డి తండ్రి గోవిందరెడ్డి పార్థివ దేహానికి నివాళురల్పించి మనోధైర్యాన్ని అందిం చారు. సోమవారంనాడు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా బాధితులను పరామర్శించి ఇతోదికంగా సాయి మందిరం పట్ల వైసిపి పార్టీ శ్రేణులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఆయనను అభినందించారు. ఈ కార్యక్ర మంలో వైసిపి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బాధితులు పాల్గొన్నారు.

పుట్టపర్తి బ్రాహ్మణపల్లి తాండాలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

ఎనుములపల్లిలో బాధితుల్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

గెలుపుకు పొంగిపోవద్దు..ఓటమికి కుంగిపోవద్దు..!

- బహుమతుల ప్రదానంలో క్రీడాకారులకు పిలుపునిచ్చిన ముఖ్య అతిథులు - అండర్-14 బాలుర విజేత కర్నూల్, బాలికల విజేత పశ్చిమ గోదావరి - అండర్-17 బాలుర విజేత పశ్చిమ గోదావరి, బాలికల విజేత అనంతపురం - ముగిసిన ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14,17 సెపక్‌తక్రా రాష్ట్రస్థాయి పోటీలు

అండర్-14 బాలుర విజేత కర్నూల్ జట్టుకు కప్పు అందిస్తున్న ముఖ్య అతిథులు

అండర్-14 బాలికల విజేత పశ్చిమ గోదావరి జట్టుకు కప్పు అందిస్తున్న దృశ్యం

అండర్-17 బాలుర విజేత పశ్చిమ గోదావరి జట్టుకు కప్పు అందిస్తున్న దృశ్యం

అండర్-17 బాలికల విజేత అనంతపురం జట్టుకు కప్పు అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఏ ఆటలోనైనా గెలుపోటములు సహజమని గెలుపునకు పొంగిపోకుండా, ఓటమికి కుంగిపో కుండా క్రీడా స్ఫూర్తిని చాటుతూ ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని పోలీస్ క్రీడా మైదానంలో రెండు రోజులపాటు జరిగిన ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14,17 సెపక్‌తక్రా ఛాంపియన్‌షిప్-2023 రాష్ట్రస్థాయి పోటీలు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా అట్టహాసంగా జరిగిన బహు మతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి గుత్తి డీవీఈఓ డి.టి.శంకర్‌ప్ర సాద్, అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, ఎంపీడీఓ చంద్రమౌళి, ఆర్ఎస్ డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప, సెపక్‌తక్రా ఫెడరేషన్ అనంతపురం జిల్లా కార్యదర్శి రవికుమార్, ఏపీ పీఈటీ, పీడీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, జిల్లా అధ్యక్షులు మోరార్జీ యాదవ్, పోటీల రాష్ట్ర అబ్సర్వర్ రాంబాబు, ఆర్గనైజర్ మారుతీప్రసాద్, జిల్లా కో ఆర్డినేటర్ వేణుగోపాల్, ఎస్.కె.హైస్కూల్ పీడీ క్రిష్ణారెడ్డి పెన్షనర్ల అసోషియేషన్ అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్. వెంకటస్వామి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పోటీల్లో అండర్ -14 బాలుర విభాగంలో విన్నర్స్‌గా నిలిచిన కర్నూ ల్ జట్టుకు, రన్నర్స్‌గా నిలిచిన నెల్లూరు జట్టుకు, బాలికల విభాగంలో విన్న ర్స్‌గా నిలిచిన పశ్చిమ గోదావరి జిల్లా జట్టుకు, రన్నర్స్‌గా నిలిచిన అనం తపురం జిల్లా జట్టుకు, అండర్-17 బాలుర విభాగంలో విన్నర్స్‌గా నిలిచిన పశ్చిమ గోదావరి జిల్లా జట్టుకు, రన్నర్స్‌గా నిలిచిన అనంతపురం జిల్లా జట్టుకు, బాలికల విభాగం లో విన్నర్స్‌గా నిలిచిన అనంతపురం జిల్లా జట్టు, రన్నర్స్‌గా నిలిచిన పశ్చిమ గోదా వరి జిల్లా జట్టుకు ట్రోఫీలు, కప్పుల తోపాటు, క్రీడాకారులకు వ్యక్తిగత మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గవ్వల సోమశేఖర్, హరిక్రిష్ణ, మధుబాబు, పీఈటీలు ప్రభాకర్, నాగరాజు, రాఘవేంద్ర, లత, క్రిష్ణ, నాగేంద్ర, రమేష్, హరి, వన్నూరుస్వామి, ఎర్రిస్వామి, మంజు నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మరోమారు బడుగులకే పట్టం

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సానిపల్లి మంగమ్మ

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీమరోమారు బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సానిపల్లి మంగమ్మను ఎంపిక చేశారు. జిల్లాలో స్థానిక సంస్థల కోటాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా పెనుకొండ నియోజకవర్గానికి చెందిన మంగమ్మను ఎంపిక చేస్తూ ఆ పార్టీ రాష్ట్ర నాయకులు సజ్జల రామకృష్ణరెడ్డి సోమవారం ప్రకటించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంలో పెనుకొండ నియోజకవర్గ సమన్వయ కర్తగా సానిపల్లి మంగమ్మ పని చేశారు. అనంతరం కొన్ని కారణాల వల్ల ఆమెను తప్పించి వారికుటుంబీకులకు జడ్పిటిసిగా అవకాశం కల్పించి జడ్పి చైర్మన్‌గా ఎంపికయ్యేలా ప్రయత్నించారు. అప్పటి ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు. అయితే పార్టీ పటిష్టత కోసం మంగమ్మ చేసిన కృషిని గుర్తించిన అధిష్టానం ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆమె అభ్యర్థిత్వాన్ని పరిగణలోకి తీసుకున్నారు. బిసి మహిళకు, వాల్మీకి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలన్న అధిష్టానం ఆలోచన మంగమ్మ ఎంపికకు దోహద పడింది.

వైఎస్ఆర్ కాంగ్రెస్ ఫార్టీ ఆవిర్భాశం నుంచి బడుగు బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత జిల్లాలో ఇస్తోంది. రెండు పార్లమెంట్ స్థానాలతోపాటు జిల్లా పరిషత్ చైర్మన్‌పదవి తోపాటు జిల్లా నుంచి మంత్రి వర్గంలో రెండు మార్లు బిసి సామాజిక వర్గానికే అవకాశం కల్పించారు. వీటితోపాటు అనేక నామినేటెడ్ పదవుల్లో మున్సిపల్ చైర్మన్ పదవులు, మార్కెట్‌యా ర్డుచైర్మన్ పదవులతోపాటు అనేక పదవుల్లో జిల్లా అధ్యక్షులు పదవులను సైతం బడుడు బల హీన వర్గాలకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత కల్పించింది. మరోమారు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బోయ సామా జిక వర్గానికి చెందిన మంగమ్మకు అవకాశం కల్పించడం ద్వారా బడుగు బలహీన వర్గాలలో హర్షం వ్యక్తం అవుతోంది. జిల్లాలో స్థానిక సంస్థల ఓటర్లలో 90 శాతానికిపైగా వైసీపీ వారే ఉండటంతో ఎమ్మె ల్సీగా మంగమ్మ దాదాపుగా ఏకగ్రీవంగా ఎంపికయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఏది ఏమైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విదేయ తతోపాటు సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తోంది అనడానికి మంగమ్మ ఎంపికే నిదర్శనమని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సానిపల్లి మంగమ్మ

సిద్ధేశ్వరస్వామి సేవలో పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరా

అమరాపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

.. హేమావతి హేంజేరు సిద్ధేశ్వరస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన అగ్ని గుండం కార్యక్రమంలో మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి పాల్గొని అగ్నిగుండం నందు దూపం వేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం హేంజేరు సిద్ధేశ్వరస్వామి దేవాలయం నందు స్వామి యొక్క ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు స్వామి విశిష్టతను తెలియజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయ కమిటి చైర్మన్ మంజునాథ్, ఈఓ నాగేంద్ర ప్రసాద్‌రావులు రఘువీరారెడ్డికి శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం నందు మాజీ ఆలయ కమిటి అధ్యక్షులు నాగరాజు, శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార